క్లుప్తంగా

సర్వే వేగవంతం చేయండి



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మధు

చండ్రుగొండ: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆర్డీఓ మధు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ జరుగుతున్న తీరు తెన్నులను సమీక్షించారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంధ్యారాణి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న పాల్గొన్నారు.

సర్వే పరిశీలన..

ములకలపల్లి: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ ఆదేశించారు. మండలపరిధిలోని తిమ్మంపేటలో చేస్తున్న సర్వేను గురువారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్లకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీఓ లక్ష్మయ్య ఉన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు సర్వేను పరిశీలించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఏఈపీఎస్ ఏజెంట్లతో సమావేశం

కరకగూడెం: ఆధార్ ఆధారిత లావాదేవీలు సులభంగా వేగంగా ఉన్నప్పటికీ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని కరకగూడెం ఎస్సై రాజేందర్ సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద మండల కేంద్రానికి చెందిన పలువురు ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఏఈపీఎస్) ప్రైవేట్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏఈపీఎస్ సేవలను అందించడానికి ఏజెంట్ తప్పనిసరిగా లైసెన్స్, అనుమతి పొందాలని, ఖాతాదారుల ఆధార్ వివరాలు బయోమెట్రిక్ సమాచారం లావాదేవీల వివరాలను గోప్యంగా ఉంచాలని పేర్కొన్నారు.ఎవరైనా ఆర్థిక మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

చర్ల: విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఎదురవ్వకుండా ఉండేందుకు గానూ వసతి గృహాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చర్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులు సరఫరా చేస్తున్న తాగునీటి వనరులను, అందిస్తున్న భోజన పదార్థాలు, ఆశ్రమ పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

రవీందర్ చిరస్మరణీయుడు

ములకలపల్లి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తుదిశ్వాస వరకూ పోరాడిన తానం రవీందర్ చిరస్మరణీయుడి సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తానం రవీందర్ 4వ వర్ధంతి సభను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత రవీందర్ చిత్రపటానికి సోదరుడు తానం రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కోండ్రు రాఘవయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, కీసరి గంగరాజు, తాటి ముత్యాలు, మంచాల సారయ్య, వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ, రాధ, మంగమ్మ పాల్గొన్నారు.

వీహెచ్ఎస్ఎన్‌సీ సమావేశం

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషియన్ కమిటీ (వీహెచ్ఎస్ఎన్‌సీ) సమావేశం నిర్వహించారు. వైద్యసిబ్బంది గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన పౌష్టికాహారం, క్షయ, నిమోనియా, కుష్టు, మలేరియా, డెంగీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్ఎస్ సత్తెమ్మ, హెచ్‌వి జానకి, హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతుల వినతి

కరకగూడెం: ఏళ్లుగా పోడు భూమిని నమ్ముకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న తమను ఫారెస్ట్ అధికారులు కందకాల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండలంలోని మోతె గ్రామానికి చెందిన పలువురు రైతులు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మణుగూరులోని ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించారు. కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి తెప్పోత్సవం

- పర్ణశాలలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు
- పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు
- గోదారిలో కనుల పండువగా హంసవాహన విహారం



గోదావరి నదిలో తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



స్వామివారిని పల్లకీలో మోసుకొస్తున్న అధికారులు

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరు రవికుమార్ శర్మ, నాలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారిని ఊరేగింపుగా గోదావరి నదీ తీరానికి తీసుకునివచ్చిన అర్చకులు.. ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన హంస వాహనంపై సీతారామచంద్రస్వామి వారిని కూర్చోబెట్టి పవిత్ర గోదావరిలో 5సార్లు విహరింపచేశారు. స్వామి వారు గోదావరి నదీలో విహరింపజేస్తున్నంతసేపు ఆ ప్రాంతం రామనామా స్మరణతో మారుమోగింది. తెప్పోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బాణాసంచా ప్రజలను ఆకట్టుకుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నేడు ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులకు ఉత్తరద్వారంలో స్వామి వారి దర్శనం కలుగచేసేందుకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ అధికారులు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, సీఐ బి.అశోక్, ఎస్ఐ వెంకటప్పయ్య, దేవస్థానం ఏఈఓ భవాని రామకృష్ణ, ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్, ఎంపీఓ బద్ది రామకృష్ణ, ఇరిగేషన్ జేఈ రాజ్‌సుహాస్, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి (చండ్రుగొండ): గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలో రూ.5 కోట్ల నిధులతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రధాన సెంటర్‌లో ఇరువైపులా ప్రజల అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలను అధికారులకు ఆదేశించామన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయం భవన సముదాయం చుట్టు ప్రహరీగోడ నిర్మాణానికి మంజూరైన రూ.35 లక్షల నిధులు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వనమా గాంధీ, పర్సా వెంకట్, వేముల రమణ, భీముడు, వెంకన్న, నరేష్, లక్ష్మారెడ్డి, రాము పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మల కొలువు

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఇల్లెందు క్లబ్‌లో బొమ్మల కొలువును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వాదశ జ్యోతిలింగాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా హరిణి సత్యనారాయణ, సునీత వెంకటేశ్వర రెడ్డి, దుర్గం సుమతి రాంచందర్‌లు హాజరై ప్రతిమలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మధురవాణి షాలెంరాజు, వీసం రమకృష్ణయ్య ఉన్నారు.

ఆర్థిక సాయం

చర్ల: నవజాత శిశువు శస్త్ర చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ఆర్థికసాయం అందజేసింది. చర్లకు చెందిన ఎం.గాయిత్రి ఇటీవల చిన్నారికి జన్మనివ్వగా ఆ చిన్నారికి అత్యవసరంగా ఓ శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. దీంతో సమాచారం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ చౌర్మన్ మంతెన వెంకటరామరాజు ఉమ్మడి జిల్లా కన్వీనర్ వీ శ్రీనివాసరాజును ఆర్థిక సాయం అందించాలని సూచిచడంతో రూ.15 వేలను అందజేశారు. ఈ మేరకు చెక్కును గురువారం చర్లలో సీఐ ఏ.రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి చేతుల మీదుగా చిన్నారి కుటుంబీకులకు అందజేశారు.

బీటీపీఎస్ సీఈకి క్యాలెండర్ అందజేత

మణుగూరురూరల్: మండల పరిధిలోని మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 1104 యూనియన్ జెన్‌కో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీటీపీఎస్ రీజనల్ అధ్యక్షుడు బి.హేమ్లా గురువారం బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్నను మర్యాదపూర్వకంగా కలిసి యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.. అలాగే ఎస్ఈ/ఏడీఎం పార్వతికి, డీడీ టెక్నికల్ సత్యనారాయణలకు సైతం డైరీ, క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రామ్, శ్రీనివాసరావు, సంగయ్య, వెంకన్న, నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ

మణుగూరురూరల్: మండలంలోని వాగు మల్లారంలోని గ్రేస్ విద్యాసంస్థలలో చదువుతున్న 630 మంది విద్యార్థిని, విద్యార్థులకు, పాఠశాల, హాస్టల్, ఐటీఐ సిబ్బందికి, దుప్పట్లు, షర్టులు, చీర, మిఠాయి, హైజీనిక్ కిట్, నూతన వస్త్రాలను గురువారం గ్రేస్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు బిషప్ జాకబ్ అందజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎల్ ప్రసాద్, ఇన్‌చార్జ్ పుల్లయ్య, వెంకటేశ్వరరాజు, సామ్యూల్, ఐటీఐ ఇన్‌చార్జ్ కె.హరీష్, ప్రిన్సిపల్ సుదర్శన్‌రావు, పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు, సిబ్బంది రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం డిపోకు 44 వసంతాలు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఆర్టీసీ డిపో 44 వసంతాలు పూర్తి చేసుకుని 45వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా గురువారం భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో డిపో కార్మికులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ.. 1981 జనవరి 9న భద్రాచలం ఆర్టీసీ డిపోను ప్రారంభించినట్లు తెలిపారు. డిపోను ప్రారంభించిన నాటి సమయంలో ఉన్న ఉద్యోగులు వెంపటి రాజు, నరసింహారావు, విశాలాంధ్ర బాబులను డిపో మేనేజర్ తిరుపతి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడిన కార్మికులు.. డిపో ప్రారంభినప్పటి నుంచి తమ అనుభవాలను వ్యక్తపరిచి, గత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ గౌమతి, ఎంఎఫ్ శ్రీనివాస్, డీసీ అల్లం నాగేశ్వర రావు, ఎస్ఎం వీరన్న, విశ్రాంత ఉద్యోగులు నారాయణ, వెంకటరావు, మాధవ రావు, వై.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందిని సన్మానిస్తున్న భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి

అధిక చార్జీలు వసూలు చేయొద్దు



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ వెంకటపుల్లయ్య

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వచ్చే భక్తుల వద్ద నుంచి ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆయన భద్రాచలం పట్టణంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రాణాలకు ముప్పు తప్పుతుందన్నారు. భక్తుల వద్ద నుంచి వసులు చేయాల్సిన రేట్ల పట్టికను విడుదల చేశారు. కార్యక్రమంలో భద్రాచలం మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేటర్‌కు పరామర్శ

మణుగూరుటౌన్: ఓసీ–2 ఓబీ కంపెనీలో డంపర్ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలైన వాల్వో ఆపరేటర్ శ్రావణ్‌ను బుధవారం రాత్రి ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు గురువారం ఏరియా ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్ బాధితుడి నుంచి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వాహనం నడుపుతుండగా, బ్రేకులు ఫెయిల్ అయి ప్రమాదం జరిగిందని చెప్పినట్లు వెల్లడించారు. దీనికి పూర్తి బాధ్యత ఓబీ కంపెనీ వహించాలన్నారు. వైద్య అధికారులను సేవల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. నాగరాజు, ఆదర్ల సురేందర్, కుమారస్వామి, పద్మావతి, మధు, ఇమాముద్దీన్, నారాయణ, చంద్రశేఖర్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ప్రవీణ్, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

పీవీ కాలనీలో పర్యటన..

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కార్మిక కుటుంబాలు నివాసం ఉండే పీవీకాలనీలో ఆర్డినరీ–డీ క్వార్టర్స్ ఏరియాల్లో ఏఐటీయూసీ నాయకులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా బ్రాంచి నాయకులు రామనర్సయ్య మాట్లాడుతూ.. సమస్యాత్మక క్వార్టర్లు, ఏరియాల్లో పనులు చేయించడంపై జీఎంకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, కుమారస్వామి, రత్నం శివ, దండు విజయ్, సీనియర్ నాయకులు ఇమాముద్దీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు



అశ్వారావుపేటరూరల్: ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు..

అశ్వారావుపేటరూరల్: సంక్రాంతి పర్వదినాన్ని దినాన్ని పురస్కరించుకుని మండలపరిధిలోని పెద్దవాగు ప్రాజెక్ట్ గ్రామంలోని ప్రభుత్వ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల (దమ్మపేట), అశ్వారావుపేటలోని వీకేడీవీఎస్ రాజు జూనియర్, డిగ్రీ కాలేజీల్లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులిచ్చారు. ప్రిన్సిపాళ్లు వి.స్పందన, ఈ.శేషుబాబు, లెక్చరర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో..

బూర్గంపాడు: బూర్గంపాడులోని సరస్వతి శిశుమందిర్‌లో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఇమడాబత్తుని వెంకటేశ్వరరావు, మలిశెట్టి భాస్కర్‌రావు, పాల సంతోష్‌రెడ్డి, ఒరుగంటి సురేష్‌కుమార్, శ్రీనివాస రావు, పాదిలి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు



చిన్నారులపై భోగిపళ్లు పోస్తున్న ఉపాధ్యాయులు

చర్ల: మండల కేంద్రంలోని చర్లలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ప్రిన్సిపాల్ వర్మరాజు నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు హరిదాసుల వేషధారణలో సందడి చేశారు. భోగి మంటలు వేసి ఇళ్ల ముంగిళ్లలో రంగ వల్లులు వేశారు. ఉపాధ్యాయుల విద్యార్థులకు భోగిపళ్లు పోసి ఆశీర్వచనాలు అందజేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వ దినాల్లో ఇళ్లల్లో చేసే పొంగలితో పాటు సాంప్రదాయ వంటకాలను చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ వర్మరాజు మాట్లాడుతూ.. విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డీఎస్ కుమార్, డాక్టర్ ప్రతిభ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీవీవీసీ శాస్త్రిల సూచనల మేరకు సంస్కృతి, సాంప్రదాయాలు మరచిపోకుండా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఎంవీఎస్ఎల్ నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వాహనం ప్రారంభం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం అగ్రిమాపక శాఖకు నూతనంగా కేటాయించిన వాహనాన్ని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటికే భద్రాచలం అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఒక వాహనం అందుబాటులో ఉండగా.. అధునాతన టెక్నాలజీతో కూడిన మరో వాహనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ఒకేసారి వేరు వేరు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగే సందర్భాల్లో ఈ వాహనాలు ఉపయోగపడనున్నాయి. కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ వాహనాలు..

భద్రాచలంటౌన్: భద్రాచలం ముక్కోటి ఉత్సవాలను తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం బ్యాటరీ వాహనాలను వినియోగించాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ అన్నారు. స్థానిక హరిత హోటల్ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం తెలంగాణ టూరిజం ఏర్పాటు చేసిన రెండు బ్యాటరీ వాహనాలతో పాటు నూతన టీ స్టాల్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముక్కోటికి భద్రాద్రి విచ్చేసే భక్తుల కొరకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



భద్రాచలంఅర్బన్: జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అశ్వాపురం: మండల కేంద్రంలో దోసపాటి రంగారావు కల్యాణ మండపంలో 39 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజానికానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, భూరెడ్డి వెంకటరెడ్డి, బట్టా సత్యనారాయణ, తూము వీరరాఘవులు, కొండబత్తుల ఉపేందర్, కమటం నరేష్, వీరభద్రారెడ్డి, సామకూరి వెంకన్న, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


విస్తృతంగా వాహన తనిఖీ

మణుగూరురూరల్: మండల పరిధిలోని చిక్కుడుగుంట ప్రాంతంలో మణుగూరు ఎస్సై రంజిత్ తన సిబ్బందితో కలిసి గురువారం వాహనాలను తనిఖీ చేశారు. మణుగూరు–ఏటూరునాగారం ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్నీ నిలిపి సంబంధిత పత్రాలను, పెండింగ్ ఛలాన్ల వివరాలను పరిశీలించారు. అనుమానస్పద వ్యక్తుల వివరాలను సేకరించి వదిలేశారు. సరైన పత్రాలు లేని వాహన యజమానాలను ఈ–చలానాలను విధించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

మణుగూరుటౌన్: సింగరేణి సేవా సమితి వైద్యారోగ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం ఎగ్గడిగూడెం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 162 మందికి వివిధ ఆరోగ్య సమస్యలకు వైద్యురాలు సులోచన మందులు అందజేసి ఆరోగ్య రక్షణ సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ అనంత లక్ష్మి, సిబ్బంది రాము, విజయ్, ఎగ్గడిగూడెం ఆశ వర్కర్ సరిత, గ్రామ పెద్ద కృష్ణార్జున్ తదితరులు ఉన్నారు.

సామాన్యులకే ఆంక్షలా?!



వీఐపీ పాస్ లేకుండానే పోలీసులు లోనికి పంపిన కార్లు..

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో ముక్కోటి వేడుకల సందర్భంగా పోలీసులు పలు ఆంక్షలు అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా పట్టణంలోని ఇంద్రాగాంధీ విగ్రహం నుంచి ఫైర్ స్టేషన్ మీదగా రామాలయంకు వెళ్లే రహదారి వద్ద పోలీసులు కేవలం వీవీఐపీ/వీఐపీ పాసులు ఉన్న కార్లను మాత్రమే అనుమతించాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో అటుగా వెళ్లే సామాన్యుల వాహనాలు నిర్మొహమాటంగా నిలిపివేస్తున్న పోలీసులు.. ఏదైనా కార్ పై పోలీస్ స్టికర్, పోలీస్ వాహనం, పోలీసుల బంధువులు లేదా అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారికి తెలిసిన వారి కారు వస్తే మాత్రం వీఐపీ పాస్ అవసరం లేదనే విధంగా వ్యవహరించారు. ఆంక్షలు అందరికీ ఒకేలా ఉండాలని భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, భద్రాచలం పట్టణంలో, బ్రిడ్జి పాయింట్ వద్ద కొద్ది సేపు ట్రాఫిక్ జామ్ అయింది.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

అన్నపురెడ్డిపల్లి(చండ్రుగొండ): మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతులకు చెందిన ఐదుగురు విద్యార్థినులకు కొత్తగూడెం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు పేరం సుజాత చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, క్లబ్ సభ్యులు అబ్రహం, పాపయ్య, సురేష్, శేషగిరిరావు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

మణుగూరుటౌన్: పార్టీ అభివృద్ధికి గ్రామ స్థాయి నుంచి అందరూ కృషి చేయాలని, ఈ ప్రాంత అభివృద్ధిలో పార్టీ కీలకపాత్ర పోషించిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శుల, పట్టణ, కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీ పేద ప్రజల పక్షపాతి అని, కార్మిక, కర్షక, అణగారిన వర్గాల కోసం నిరంతరం పాటుపడేది కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, సురేశ్, మువ్వ వెంకటేశ్వరరావు, పద్మనాభ రాజు, పేరాల శ్రీనివాస్, గడ్డం మనోహరాచారి, ఏడారి రమేశ్ తదితరులు ఉన్నారు.

అజ్గర్ ఆశయాల సాధనకు పోరాడుదాం

గుండాల: నిరంతరం పోరాటాల్లో పాల్గొన్న అజ్గర్ అకాల మరణం పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయాలు సాధన కోసం పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు, గొని ఐలయ్యలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు అజ్గర్ స్థూపావిష్కరణ చేశారు. అనంతరం ర్యాలీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాను నమ్మిన సిద్ధాంతం కోసం మరణించే వరకు పని చేశాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గొని నాగేశ్వరరావు జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, కోరం సీతారాములు, యాసారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.